
ఓటేసిన బీఆర్ఎస్ మలక్‌పేట నియోజకవర్గ ఇన్‌చార్జి తీగల అజిత్‌రెడ్డి దంపతులు


మన్సూరాబాద్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఓటు వేసేందుకు వృద్ధురాలిని వీల్‌చైర్‌లో తీసుకువస్తున్న సిబ్బంది


కొత్తపేట డివిజన్‌లో మాజీ కార్పొరేటర్ సాగర్‌రెడ్డితో కలిసి పోలింగ్ తీరును పర్యవేక్షిస్తున్న ఎల్బీనగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి

# ప్రశాంతంగా ఓటింగ్

- ఉదయం మందకోడిగా.. మధ్యాహ్నం బారులు తీరిన ఓటర్లు
- ఎల్బీనగర్‌లో 46.26 శాతం పోలింగ్ నమోదు
- ఓటేసిన ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి దంపతులు
- పాతబస్తీలో ప్రశాంతంగా పోలింగ్


ఓటు హక్కు వినియోగించుకున్న ఎమ్మెల్సీ యెగ్గె మల్లేశం దంపతులు

ఎల్బీనగర్ , మే 13: పార్లమెంటు ఎన్నికల పోలింగ్ ప్రశాంతంగా జరిగింది. మల్కాజ్‌గిరి పార్లమెంటు స్థానంలోని ఎల్బీనగర్ అసెంబ్లీ సెగ్మెంట్‌లో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా పార్లమెంటు ఎన్నికలు ముగిశాయి. ఎండాకాలం కావడంతో ఆయా పోలింగ్ కేంద్రాల వద్ద ఉదయాన్నే ఓటర్లు బారులు తీరే అవకాశం ఉందని అధికారులు భావించినప్పటికీ చాలా పోలింగ్ కేంద్రాలకు ప్రజలు వచ్చేందుకు పెద్దగా ఆసక్తిని చూపలేదు. ఉదయం 9 గంటల సమయానికి ఎల్బీనగర్ నియోజకవర్గంలో కేవలం 5.9 శాతం మాత్రమే ఓట్లు పోలయ్యాయి. ఉదయం 11 గంటలకు 12.36 శాతం, మధ్యాహ్నం 1 గంటకు 26.74 శాతం, సాయంత్రం 3 గంటల వరకు 34.82 శాతం పోలింగ్ నమోదైంది. సాయంత్రం 5 గంటల వరకు 43.76 శాతం, 6 గంటల వరకు 46.26 శాతం నమోదైనట్లు అధికారులు తెలిపారు. ఎల్బీనగర్ నియోజకవర్గంలో పోలింగ్ కోసం పదకొండు డివిజన్లలోని 243 ప్రాంతాల్లోని పోలింగ్ కేంద్రాల్లో 570 పోలింగ్ బూత్‌లను ఏర్పాటు చేశారు. మొత్తం 21 పోలింగ్ కేంద్రాల్లోని 71 పోలింగ్ బూత్‌లు సమస్యాత్మకంగా ఉన్నట్లుగా గుర్తించి భారీ బందోబస్తును ఏర్పాటు చేశారు.

**మహేశ్వరంలో..**

బడంగ్‌పేట: మహేశ్వరం నియోజక వర్గం వ్యాప్తంగా పార్లమెంట్ ఎన్నికల పోలింగ్ ప్రశాంతంగా జరిగింది. మహేశ్వరం నియోజక వర్గం పరిధిలోని తుక్కుగూడ, జల్‌పల్లి మున్సిపాలిటీ పరిధిలో, బడంగ్‌పేట, మీర్‌పేట మున్సిపాలిటీ పరిధిలోని పోలింగ్ కేంద్రాల వద్ద ఉదయం 7గంటల నుంచి మొదలైన పోలింగ్ 9గంటలకు 7.26శాతం, 11గంటలకు 18.84 శాతం, మధ్యాహ్నం 1గంటకు 31.6 శాతం, 3గంటలకు 41 శాతం, 6 గంటల వరకు 49.77 శాతం నమో దైనట్లు అధికారులు తెలపారు.

**కందుకూరులో...**

కందుకూరు: మండల పరిధిలోని రాచులూరులో అర్జున అవార్డు గ్రహీత వెదిరె రవికాంత్‌రెడ్డి, ఆయన భార్య ,శిల్ప, తల్లి ఇందిరమ్మలతో పాటు కుమారుడు కుటుంబ సభ్యులతో కలిసి ఓటు వేశారు. రంగారెడ్డి బీజేపీ జిల్లా అధ్యక్షుడు బొక్క నర్సింహారెడ్డితో పాటు ఆయన భార్య ఎంపీటీసీ జ్యోతి కుమారుడు సమరసింహారెడ్డి, కూతురు, తండ్రి రాంచంద్రారెడ్డిలతో కలిసి ఓటు హక్కును వినియోగించుకున్నారు. కందుకూరు పోలింగ్ కేంద్రంలో జడ్పీటీసీ బొక్క జంగారెడ్డి, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ సురుసాని సురేందర్‌రెడ్డి, ఎంపీటీసీల ఫోరం అధ్యక్షుడు సురుసాని రాజశేఖర్ రెడ్డి, దెబ్బడగూడలో మాజీ జడ్పీటీసీ ఏనుగు జంగారెడ్డి దంపతులు తిమ్మాపూరులో ఎంపీపీ మంద జ్యోతి పాండు ఓటు వేశారు. కందుకూరు పోలింగ్ కేంద్రంలో అంగవైకల్యాన్ని సైతం లెక్క చేయకుండా దివ్యాంగురాలు ఓటు వేసి పలువురికి ఆదర్శంగా నిలిచారు.

**ఆర్కేపురం డివిజన్‌లో...**

ఆర్కేపురం: సరూర్‌నగర్, ఆర్కేపురం డివిజన్లలో ఎన్నికలు ప్రశాతంగా ముగిశాయి. ఉదయం పోలింగ్ కేంద్రాల వరకు ఓటర్లు ఎవరూ రాకపోవడంతో పార్టీల నాయకులు కొంత ఆందోళనకు గురయ్యారు. సాయంత్రం పోలింగ్ సరళి మోస్తారుగా పెరుగుతూ వచ్చింది. అంగవైకల్యం ఉన్న వారితో ఒక్కరిని పోలింగ్ కేంద్రం వరకు పంపించారు. అక్కడ నుంచి అధికారులు సహాయంతో వారిని తీసుకెళ్లి ఓటు వెయించారు.

**పాత నగరంలో..**

సైదాబాద్: పార్లమెంట్ ఎన్నికలు మలక్‌పేట, యాకుత్ పురా నియోజక వర్గాల్లో స్వల్ప సంఘటనలు మినహా ప్రశాంతంగా ఎన్నికలు జరిగాయి. సోమవారం ఉదయం 7 గంటలకు ప్రారంభమైన ఎన్నికల ప్రక్రియ సాయంత్రం 6 వరకు కొనసాగింది. ఓటు వేయటానికి ప్రజలు ఇండ్లు వదిలి రాకపోవటంతో ఓటింగ్ శాతం తగ్గింది. ఉదయం వాతావరణం చల్లబడటంతో చాలామంది ఓటర్లు ఓటు వేయటానికి వచ్చినప్పటికీ ఆ తర్వాత మలక్‌పేట, యాకుత్‌పురా నియోజకవర్గాల్లో ఆశించిన స్థాయిలో పోలింగ్ కేంద్రాల వద్ద రావటానికి ఓటర్లు ఆసక్తి చూపలేదు. ఓటర్లు మధ్యాహ్నం వరకు ఇండ్లను వదిలి బయటకు రాకపోవటంతో అప్పటి వరకు ఓటింగ్ తక్కువ శాతమే నమోదైంది. పోలింగ్ కేంద్రాల వద్ద ప్రజలు లేకపోవటంతో చాలాకేంద్రాలు జనాలు లేక ఖాళీగా దర్శనమిచ్చాయి.

**గల్లంతైన ఓట్లు...**

యాకుత్‌పురా, మలక్‌పేట నియోజకవర్గాల్లోని ఓటర్ల పేర్లు గల్లంతు కావటంతో వారు నిరాశతో వెనుతిరిగి వెళ్లారు.

**మన్సూరాబాద్, నాగోల్ డివిజన్‌లో..**

మన్సూరాబాద్: మన్సూరాబాద్, నాగోల్ డివిజన్లలో ఎన్నికలు ప్రశాంతంగా ముగిశాయి. ఉదయం 7 గంటలకు ఓటింగ్ ప్రక్రియ ప్రారంభమై 6 గంటలకు ముగిసింది. గతంలో కంటే ఈసారి ఓటింగ్ నమోదు శాతం తగ్గినట్లు కనిపించింది. అత్యధికులు ఏపీ, ఉమ్మడి నల్గొండ జిల్లా వారు కావడంతో వారంతా తమ కుటుంబసభ్యులతో కలిసి తమ సొంత గ్రామాల్లోనే ఓటు వేసేందుకు ఆసక్తి ప్రదర్శించారు. కాలనీల కంటే వీకర్‌సెక్షన్‌కాలనీలు, బస్తీలలో నివసించే పేద, మధ్యతరగతి ప్రజలే ఓటు హక్కును వినియోగించుకున్నట్లు కనిపించింది. ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి, మన్సూరాబాద్ డివిజన్ కార్పొరేటర్ కొప్పుల నర్సింహారెడ్డి, నాగోల్ డివిజన్ కార్పొరేటర్ చింతల అరుణ, మన్సూరాబాద్ మాజీ కార్పొరేటర్ కొప్పుల విఠల్‌రెడ్డి పోలింగ్ కేంద్రాలను సందర్శించి ఓటర్లకు కల్పించిన వసతులను పరిశీలించారు.

**పోలింగ్ కేంద్రాలను పరిశీలించిన రాగిడి రజనీరెడ్డి**

పార్లమెంట్ ఎన్నికల్లో మల్కాజిగిరి పార్లమెంట్ నుంచి బీఆర్ఎస్ అభ్యర్థిగా బరిలో నిలిచిన రాగిడి లక్ష్మారెడ్డి సతీమణీ రజినీరెడ్డి చంపాపేట డివిజన్ పరిధిలోని 54 ఓటర్ నమోదు కేంద్రాలను సందర్శించి ఓటింగ్ శాతాన్ని ఆయా పోలింగ్ కేంద్రాల అధికా రులను అడిగి తెలుసుకున్నారు.


మారుతీనగర్‌లోని పోలింగ్ కేంద్రంలో ఓటు హక్కు వినియోగించుకున్న ఎల్బీనగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డిసుధీర్‌రెడ్డి, కమలారెడ్డి దంపతులు, చిత్రంలో బీఆర్ఎస్ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి


కుటుంబ సభ్యులతో కలిసి ఓటు హక్కును వినియోగించుకున్న ఎమ్మెల్సీ బొగ్గారపు దయానంద్ గుప్త


ఓటేసిన మలక్‌పేట ఎమ్మెల్యే అహ్మద్ బలాల

## ఓటు వేసిన ఎమ్మెల్యే, ఎమ్మెల్సీలు

మల్కాజ్‌గిరి పార్లమెంటు స్థానంలోని ఎల్బీనగర్ అసెంబ్లీ సెగ్మెంట్‌లోని పలువురు ప్రముఖులు పార్లమెంటు ఎన్నికల్లో ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఎల్బీనగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి, సతీమణి దేవిరెడ్డి కమలారెడ్డితో కలిసి బీఎన్‌రెడ్డినగర్ డివిజన్‌లోని మారుతీనగర్‌లోని ఎస్ఎస్ఎస్ విద్యానికేతన్ పాఠశాలలో తన ఓటు హక్కును వినియోగించుకున్నారు.. అనంతరం మల్కాజిగిరి పార్లమెంటు బీఆర్ఎస్ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డితో కలిసి పలు పోలింగ్ బూత్‌లను పరిశీలించారు. ఎమ్మెల్సీ యెగ్గె మల్లేశం కురుమ దంపతులు నాగోలులోని ప్రభుత్వ పాఠశాల పోలింగ్ బూత్‌లో తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఎమ్మెల్సీ బొగ్గారపు దయానంద్ గుప్త తన కుటుంబ సభ్యులతో కలిసి కొత్తపేట ప్రభుత్వ పాఠశాలలోని పోలింగ్ బూత్‌లో ఓటు హక్కును వినియోగించుకున్నారు. జీహెచ్ఎంసీ హయత్‌నగర్ సర్కిల్ ఉప కమిషనర్ తిప్పర్తి యాదయ్య తన 90 ఏళ్ల తండ్రితో పాటుగా కటుంబ సభ్యులతో కలిసి మన్సూరాబాద్‌లోని పోలింగ్ కేంద్రంలో ఓటు హక్కును వినియోగించుకున్నారు. పీసీసీ ప్రచార కమిటీ చైర్మన్, ఎల్బీనగర్ నియోజకవర్గం కాంగ్రెస్ ఇన్‌చార్జి , మాజీ ఎంపీ మధుయాష్కీ గౌడ్ హయత్‌నగర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలోని పోలింగ్ బూత్‌లో తన ఓటు హక్కును వినియోగించుకున్నారు. కొత్తపేట కార్పొరేటర్ పవన్‌కుమార్ సీటీవో కాలనీ పోలింగ్ బూత్‌తో, మాజీ కార్పొరేటర్ జీవీ సాగర్‌రెడ్డి సీటీఓ కాలనీ పోలింగ్ బూత్‌తో, సీనియర్ కాంగ్రెస్ నాయకుడు ఎస్వీ కృష్ణప్రసాద్ దిల్‌సుఖ్‌నగర్‌లోని భాష్యంపాఠశాల పోలింగ్ బూత్‌తో తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. తెలంగాణ టూరిజం కార్పొరేషన్ మాజీ చైర్మన్ ఉప్పల శ్రీనివాస్ గుప్త కటుంబ సభ్య లతో కలిసి ఓటు హక్కు వినియోగించుకున్నారు.


ఓటు హక్కు వినియోగించుకున్న మీర్‌పేట డిప్యూటీ మేయర్ తీగల విక్రం రెడ్డి


ఓటేసిన బీఆర్ఎస్ కార్పొరేటర్ పవన్ కుమార్ యాదవ్ దంపతులు


కుటుంబ సభ్యులతో కలిసి ఓటు హక్కును వినియోగించుకున్న హయత్‌నగర్ సర్కిల్ ఉప కమిషనర్ తిప్పర్తి యాదయ్య


చంపాపేట డివిజన్ పరిధిలో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రాన్ని పరిశీలించేందుకు వస్తున్న రాగిడి లక్ష్మారెడ్డి సతీమణి రజినీరెడ్డి


ఓటు హక్కును వినియోగించుకున్న బీఆర్ఎస్ యాకుత్‌పురా ఇన్‌చార్జి సామ సుందర్ రెడ్డి, మాజీ కార్పొరేటర్ సామ స్వప్నసుందర్ రెడ్డి


ఓటు హక్కు వినియోగించుకున్న కార్పొరేటర్ కొప్పుల నర్సింహారెడ్డి



ఓటేసిన కాంగ్రెస్ మలక్‌పేట నియోజకవర్గ ఇన్‌చార్జి షేక్ అక్బర్


ఓటు హక్కు వినియోగించుకున్న టూరిజం కార్పొరేషన్ మాజీ చైర్మన్ ఉప్పల శ్రీనివాస్ గుప్త


ఆర్కేపురంలో ఓటు హక్కు వినియోగించుకున్న మాజీ కార్పొరేటర్ దేప సురేఖభాస్కర్‌రెడ్డి


కుటుంబ సభ్యులతో కలిసి రాచులూరులో ఓటు వేసిన అర్జున అవార్డు గ్రహీత రవికాంత్‌రెడ్డి దంపతులు


ఓటు హక్కును వినియోగించుకున్న మన్సూరాబాద్ డివిజన్ బీఆర్ఎస్ అధ్యక్షుడు జక్కిడి మల్లారెడ్డి దంపతులు, నాయకుడు జక్కిడి రఘువీర్‌రెడ్డి


కుటుంబ సభ్యులతో కలిసి ఓటేసిన కార్పొరేటర్ చింతల అరుణ సురేందర్‌యాదవ్ దంపతులు


సిరా గుర్తు చూపిస్తున్న మీర్‌పేట మేయర్ దుర్గా దీప్‌లాల్ చౌహాన్


కమర్షియల్ టాక్స్ కాలనీలో ఓటు హక్కును వినియోగించుకున్న కార్పొరేటర్ పవన్‌కుమార్


కందుకూరులో ఓటు వేసిన జడ్పీటీసీ జంగారెడ్డి


ఓటు హక్కు వినియోగించుకున్న మేయర్ చిగిరింత పారిజాత నర్సింహారెడ్డి దంపతులు


సిరా గుర్తు చూపిస్తున్న మధుయాష్కీ గౌడ్


ఓటేసిన మాజీ బేవరేజెస్ కార్పొరేషన్ చైర్మన్ దేవిప్రసాద్ దంపతులు


ఓటేసిన బీఆర్ఎస్ మలక్‌పేట నేత, మాజీ కార్పొరేటర్ సింగిరెడ్డి స్వర్ణలతారెడ్డి